RNI-TELTEL/2017/72695

10 జనవరి 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :311

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మూడో టీఎంసీకి సుప్రీం ఓకే

- నీళ్లుండి, కేటాయించిన జలాలను తీసుకొంటే తప్పేమిటి?
- ఎన్ని రోజుల్లో ఎత్తి పోసుకుంటే ఇతరులకు ఇబ్బందేమిటి?
- తెలంగాణ వాదనను సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం
- గతంలో ఇచ్చిన 'కాళేశ్వరం' స్టేటస్ కో ఉత్తర్వులకు సవరణ
- భూ సేకరణతో పాటు ఇతర పనులూ కొనసాగించవచ్చు
- సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీకి సుప్రీం కోర్టు సూటి ప్రశ్నలు



వివరాలు 2లో..

## టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన రజనీ కాంత్



- హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసిన తలైవా
- తలైవాను కలవడం ఆనందాన్నిచ్చిందని ట్వీట్

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రముఖ సినీ నటుడు రజనీ కాంత్ టీడీపీ అధినేత చంద్రబాబును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వివరాలు 2లో..

## బీజేపీలో చేరనున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీ పొంగులేటి



- ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ లో కీలక పరిణామం
- పొంగులేటితో నేరుగా చర్చలు జరుపుతున్న బీజేపీ అధిష్ఠానం
- ఈ నెల 18న అమిత్ షాను పొంగులేటి కలవనున్నారని సమాచారం

వివరాలు 2లో..

## ఖమ్మం గుమ్మంలో
# భారత నగారా

- దేశానికి సంకేతం.. ప్రజలకు సందేశం
- 18న భారత రాష్ట్ర సమితి తొలి బహిరంగ సభ
- ముగ్గురు సీఎంలు సహా జాతీయ నేతలకు ఆహ్వానం
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం నేతలు
- చారిత్రక సభకు ఖమ్మం వేదిక కానుండటంపై హర్షం
- బీఆర్ఎస్ సభ విజయవంతానికి అధినేత దిశానిర్దేశం



**2001.. వేదిక: కరీంనగర్..**

హైదరాబాద్(శుభ తెలంగాణ): టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత నిర్వహించిన సింహగర్జన సభ. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన రణన్నినా దం.. మాటల మరఫిరంగులై మోగిన సభ. మరో పోరాటానికి తెలంగాణ నేలను సంసిద్ధం చేసి, స్వరాష్ట్ర ఆకాంక్షను యావత్తు దేశానికి ఎలుగెత్తి చాటిన సభ. అప్పటి జేఎంఎం అధినేత శిబూసోరెన్ స్వయంగా వచ్చి.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సంఘీభావాన్ని ప్రకటించిన సందర్భం.

**2023 జనవరి 18, వేదిక: ఖమ్మం**

టీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తర్వాత జరుగనున్న తొలి బహిరంగ సభ. దేశగతిని మార్చేందుకు, ప్రజల దుర్గతిని మాపేందుకు ఉద్యమ పథగామి కేసీఆర్ కదన శంఖారావం పూరించనున్న సభ. జాతీయ స్థాయిలో చర్చ జరుగుతున్న సభ. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష పార్టీల జాతీయ నేతలు తరలివచ్చి సంఘీభావాన్ని ప్రకటించనునున్న చారిత్రక వేదిక. అప్పుడూ, ఇప్పుడూ రెండింటిలోనూ వివరాలు 2లో..



## రాచకొండ,సైబరాబాద్,హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ లో
# కానరాని కార్డెన్ సర్చ్...

### గ్రేటర్ హైదరాబాదులో కనుమరుగవుతున్న కార్డెన్ సర్చ్.....

### కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని మర్చిపోయిన పోలీసు శాఖ.....

(మేడ్చల్ జిల్లా/శుభ తెలంగాణ/జనవరి 9) తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కమిషనరేట్ పరిధిలో గతంలో అనేకసార్లు కార్డెన్ సర్చ్ అనే కార్యక్రమం నిర్వహించి ఎంతోమంది నేరస్తులను గుర్తించి వారు దొంగిలించిన వస్తువులను, పోలీసు వారు స్వాధీనం చేసుకుని కోర్టులో సమర్పించేవారు. ఆయా ప్రాంతాల్లో ఎంతో మంది ప్రజలు నివసించే వారిని వారు ఏ ప్రాంతం వారిని స్పష్టమైన సమాచారాన్ని పోలీసు వారు సేకరించేవారు.అవసరమైన వారిని విచారించి ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు ఉంటే గుర్తించేవారు వారిపై చట్టపరమైన వివరాలు 2లో..

## ప్రయాణికుడి వికృత చేష్టల నేపథ్యంలో ఎయిరిండియాకు డీజీసీఏ నోటీసులు


- ఎయిరిండియా విమానాల్లో ఇటీవల రెండు ఘటనలు
- న్యూయార్క్-ఢిల్లీ విమానంలో వృద్ధురాలిపై మూత్ర విసర్జన చేసిన వ్యక్తి
- పారిస్-ఢిల్లీ విమానంలోనూ ఇదే తరహాలో ఘటన
- తీవ్రంగా పరిగణిస్తున్న డీజీసీఏ

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇటీవల ఎయిరిండియా విమా నాల్లో తోటి ప్రయా ణికులపై మూత్ర విసర్జన చేసిన ఘటనలు రెండు జరిగాయి. న్యూయార్క్-ఢిల్లీ విమానంలో వెల్స్ ఫార్గో సంస్థ ఉపాధ్యక్షుడు శంకర్ మిశ్రా మద్యం మత్తులో ఓ వృద్ధురాలిపై మూత్ర విసర్జన చేయడం తెలిసిందే. ఇది జరిగిన పది రోజుల తర్వాత ప్యారిస్ నుంచి వివరాలు 2లో..



## కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం..

### ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా కార్యాచరణ



హైదరాబాద్(గోదావరి): రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు దిశగా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాచరణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు పేద, మధ్య తరగతి ప్రజలకు సైతం చేరువ చేసే ఉద్దేశ్యంతో వివరాలు 2లో..

## మూసీ నదిలో మొసళ్ల సంచారం.. భయాందోళనలో ప్రజలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలోని మూసీ నదిలో మొసళ్ల సంచారం స్థానికంగా కలకలం రేపింది.మూసీ నదిలో మొసళ్లు ఉన్నాయని తెలియడంతో పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మూసినది ఒడ్డున మొసళ్లు స్థానికులకు కనిపించాయి. మొసళ్లను చూసిన వారు 100కు వివరాలు 2లో..

## గ్రామ పంచాయితీల నిధులు ఎక్కడ - కెసిఆర్ ని ప్రశ్నించిన రేవంత్



హైదరాబాద్(శుభ తెలంగాణ): గ్రామ పంచాయితీ లకు చెందిన రూ.35 వేల కోట్ల సర్పంచ్‌ల నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లించిందని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు .హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ' నిధులు, విధులపై సర్పంచ్‌ల శంఖారావం ' పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీల వివరాలు 2లో..

## 95 వేల కుటుంబాలకు
# 4,770 కోట్లు

### 40 లక్షల మంది రైతులకు రైతు బీమా వర్తింపు

### బీజేపీ కార్యకర్తకూ సాయం

### ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా చనిపో యిన రైతులకు రూ.5 లక్షలు ఇచ్చేది తెలంగాణ ప్రభుత్వమే నని మంత్రి కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆలోచనతో ఇప్పటి వరకు రాష్ట్రంలో వివిధ కారణా లతో చనిపోయిన 95,416 మంది రైతుల కుటుంబాలకు వివరాలు 2లో..




## తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్



హైదరాబాద్(శుభ తెలంగాణ): తమిళ నాడు అసెంబ్లీలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వ తీరు ను నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యు లు సభ నుంచి వాకౌట్ చేయడం సాధారణం. కానీ తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. వివరాలు 2లో..

# సీఎం ప్రెస్‌మీట్ పెడితే తప్పేంటి?

- సీడీలు వివిధ మార్గాల్లో బయటకు..
- అవి వెల్లడయ్యాకే మీడియా సమావేశం
- దర్యాప్తుపై ప్రభావమేంటో జడ్జి చెప్పలేదు
- సీడీలు ఇవ్వడం దర్యాప్తులో జోక్యమెలా?
- నిందితుల హక్కులకు భంగమెలా అవుతుంది?
- ప్రెస్‌మీట్ రొటీన్ అంటూనే కేసును సీబీఐకి
- ఎలా ఇస్తారు: హైకోర్టులో దుష్యంత్ వాదన
- 'ఎర' కేసులో ప్రభుత్వ పిటిషన్లపై విచారణ




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దర్యాప్తును సీఎం కేసీఆర్ ఏవిధంగా ప్రభావితం చేశారో హైకోర్టు సింగిల్ జడ్జి తన తీర్పులో చెప్పలేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుపట్టింది. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి విలేకరుల సమావేశాన్ని నిర్వహించడంలో తప్పేమున్నదని ప్రశ్నించింది. రాజకీయ పార్టీ అధినేతగా సీఎం హోదాలో ఉన్న వ్యక్తి విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం తప్పేమీ కాదని స్పష్టంచేసింది. ఎమ్మెల్యేలకు ఎర సీడీలు వివిధ మార్గాల్లో బయటకు వచ్చాయని విలేకరుల సమావేశంలో సీఎం కేసీఆర్ వెల్లడిస్తూనే, ఆ సీడీలను మీడియాకు అందజేశారని తెలిపింది. ఆ సీడీలను సీఎంకు ఎవరు అందించారో స్పష్టత లేదని సింగిల్ జడ్జి పేర్కొంటూ సిట్‌ను రద్దు చేయడం, ఈ కేసును సీబీఐకి బదిలీ చేయడం చెల్లదని వాదించింది. ఎమ్మెల్యేలకు ఎర కేసులో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ టీ తుకారాంజీతో కూడిన ధర్మాసనం సోమవారం ఆన్‌లైన్‌లో విచారణ జరిపింది. తొలుత నిందితుల తరఫున సీనియర్ న్యాయవాదులు ఉదయ్ హొల్లా, ఎస్డీ సంజయ్ వాదించారు. అనంతరం ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదిస్తూ.. 'ఎమ్మెల్యేల కొనుగోలుకు వివరాలు 2లో..

## హిందూ ధర్మాన్ని కించపరిస్తే ఉరుకోవొద్దు

హైదరాబాద్(శుభ తెలంగాణ):: రాష్ట్రంలో వచ్చే 8 నెలల్లో ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చుని.. బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బండి సంజయ్ సూచించారు. బీజేపీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. బీఆర్ ఎస్‌లో అంతా దొంగలున్నారని వివరాలు 2లో..



### విభజన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పిటిషన్...
# సుప్రీంకోర్టులో విచారణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆస్తుల పంపకాలపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ నేడు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఆస్తుల విభజన సరిగా వివరాలు 2లో..



## విభజన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పిటిషన్... సుప్రీంకోర్టులో విచారణ

- మొదటి పేజి తరువాయి

జరగక ఆర్థికంగా నష్టపోయామంటూ ఏపీ తన పిటిషన్ లో పేర్కొంది. ఆస్తుల విభజన న్యాయబద్ధంగా జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది.

అయితే నేటి విచారణకు తెలంగాణ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో, సుప్రీం ధర్మాసనం తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అటు, కౌంటర్ పై రిజాయిండర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

## టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన రజనీ కాంత్

- మొదటి పేజి తరువాయి

మర్యాదపూర్వకంగా కలిశారు. తన ప్రియమిత్రుడు తలైవాను కలవడం ఆనందాన్నిచ్చిందని తెలుపుతూ ఆయన ట్వీట్ చేశారు.

## మూసీ నదిలో మొసళ్ల సంచారం.. భయాందోళనలో ప్రజలు

- మొదటి పేజి తరువాయి

ఫోన్ చేసి సమాచారం అందించారు.

విషయం తెలియగానే వెంటనే మూసి నది వద్దకు రాజేంద్రనగర్ పోలీసులు, అటవీశాఖ అధికారులు చేరుకున్నారు.మొసళ్లను గమనించిన పోలీసులు, అటవీశాఖ అధికారులు స్థానికులను అలర్ట్ చేశారు. మూసిలోకి ఎవరూ దిగకూడదని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు మొసళ్లను పట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు ప్రయత్నం చేశారు. కానీ, అవి అప్పటికే నీళ్లలోకి వెళ్లిపోయాయి. మూసీ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామని అటవీశాఖ అధికారులు చెప్పారు

## మూడో టీఎంసీకి సుప్రీం ఓకే

**హైదరాబాద్** :కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టీఎంసీ డీపీఆర్ అనుమతుల ప్రక్రియకు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపింది. ఇందుకోసం భూ సేకరణ చేపట్టవచ్చని, పనులను కూడా ప్రారంభించుకోవచ్చని తెలంగాణ సర్కారుకు దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులను సవరిస్తూ జస్టిస్ కేవీ జోసెఫ్, జస్టిస్ నాగరత్నతో కూడిన బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలనకు రూట్ క్లియర్ అయ్యింది. మూడో టీఎంసీని చేర్చుతూ కాళేశ్వరం రివైజ్డ్ డీపీఆర్‌ను సమర్పిస్తే పరిశీలనకు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) ససేమిరా అన్నది. దీంతో తెలంగాణ సర్కారు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ సందర్భంగా.. 'నీళ్లు ఉన్నప్పుడు, ఆ మేరకు కేటాయింపులు ఉన్నప్పుడు ఎన్ని రోజుల్లో ఎత్తిపోసుకుంటే తప్పేమిటి? అందులో అభ్యంతరాలెందుకు?' అని సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీని కోర్టు ప్రశ్నించింది. ఆ కారణంతో అనుమతుల ప్రక్రియను ఎలా నిలుపుదల చేస్తారని నిలదీసింది.

**తక్కువ రోజుల్లో ఎత్తిపోసుకొనేందుకే..**

కాళేశ్వరం ప్రాజెక్టుకు 240 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. అందుకు సీడబ్ల్యూసీ నుంచి తెలంగాణ ప్రభుత్వం 2018లోనే అన్ని అనుమతులు పొందింది. దీంతో తొలుత 2 టీఎంసీల చొప్పున నీటిని ఎత్తిపోసుకొనేలా ప్రాజెక్టును ప్రభుత్వం డిజైన్ చేసింది. అయితే గోదావరిలో వరద రోజులు 90 నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయనే అధ్యయనాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్కువ సమయంలోనే కేటాయించిన మేరకు 240 టీఎంసీల జలాలను ఎత్తిపోసేందుకు వీలుగా ప్రాజెక్టును తీర్చిదిద్దింది. 2 టీఎంసీలతో పాటు, అదనంగా మరో టీఎంసీని ఎత్తిపోసేలా ఏర్పాట్లు చేపట్టింది. ఆయా నిర్మాణాలకు వీలుగా భూ సేకరణ చేపట్టింది. అయితే, ఈ అదనపు టీఎంసీ తరలింపునకు కేంద్రం కొత్త ప్రాజెక్టుగా పేర్కొంటూ రివర్ బోర్డు గెజిట్‌ను జారీ చేసింది. అందులో అనుమతులు లేని ప్రాజెక్టుల జాబితాలో మూడో టీఎంసీ పనులను చేర్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు కొత్తదేమీ కాదని, అదనపు టీఎంసీ తరలింపునకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని, అనుమతులు లేని జాబితా నుంచి మూడో టీఎంసీని తొలగించాలని కేంద్ర మంత్రికి సీఎం కేసీఆర్ స్వయంగా పలు సందర్భాల్లో విజ్ఞప్తి చేశారు. అయినా, ఇప్పటికీ కేంద్రం అందుకు ససేమిరా అన్నది. ఈ నేపథ్యంలో రివర్ బోర్డుల గెజిట్ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం మూడో టీఎంసీని చేర్చుతూ కాళేశ్వరం రివైజ్డ్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి, జీఆర్ఎంబీకి సమర్పించింది. అయితే సుప్రీం కోర్టు గతంలో విధించిన స్టేటస్ కో ఉత్తర్వులను సాకుగా చూపుతూ ఆ డీపీఆర్ పరిశీలనకు జీఆర్ఎంబీ ససేమిరా అన్నది. దీంతో సర్కారు సుప్రీంలో సవాలు చేసింది. గతంలో విధించిన స్టేటస్ కో ఉత్తర్వులను సవరించాలని, అనుమతులపై జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకొనేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

## కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం..

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా గత ఏడాది 8 వైద్య కళాశాలలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించింది. అదే స్ఫూర్తితో ఈ ఏడాది రాష్ట్రంలో కొత్తగా మరో 9 కళాశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, సిరిసిల్ల, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాలలో కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణం ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.ఇందులో భాగంగా ప్రభుత్వం మొదటి విడతలో కొత్త మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయనున్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్ ఆసుపత్రులకు రూ. 34.38 కోట్లు మంజూరు చేసింది. ఈమేరకు పరిపాలన అనుమతులు ఇస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించిన పనులపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. వీటికి సంబంధించి టెండర్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ బృందం (ఎన్ఎంసి) పరిశీలనకు వచ్చే నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, అకడమిక్ స్టాఫ్, బోధనేతర సిబ్బంది వంటి అన్ని అంశాలపై దృష్టి కేంద్రీకరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేసేలా వైద్య, ఆరోగ్య శాఖ భావిస్తున్నది.

## రాచకొండ,సైబరాబాద్,హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ లో కానరాని కార్డెన్ సర్చ్...

- మొదటి పేజి తరువాయి

చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఉండేది.కానీ కొన్ని రోజులుగా పోలీసుల కళ్ళు కప్పి గంజాయి, డ్రగ్స్, వ్యభిచారం విచ్చలవిడిగా సాగుతున్న సరే కార్డెన్ సెర్చ్ అనే అంశాన్ని ముందుకు తీసుకు రాకపోవడం వలన పక్క జిల్లాల నుండి వచ్చి మరి ఇక్కడ పాగా వేసి తమ దందాలను నిర్వహిస్తున్నారు అంటే పరిస్థితి ఎటువైపు వెళుతుందో మీరే గమనించాలి. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను ఆపాలంటే కార్డెన్ సెర్చ్ అనే అంశం ఎంతో ఉపయోగపడుతుందని కొత్త కమిషనర్లు వచ్చినా నేటికీ కార్డెన్ సెర్చ్ పై పోలీసు కమిషనర్లు ఏలాంటి నిర్ణయం తీసుకోపోవడం శోచనీయం కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని మర్చిపోయిన పోలీసు శాఖ అనే విధంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఒక నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి జరగబోయే నేరాలను కట్టడి చేయాలని కోరుకుంటున్న ప్రజలు.

# ఖమ్మం గుమ్మంలో భారత నగారా

- మొదటి పేజి తరువాయి

ఉద్యమ సారథి కేసీఆరే..నాడూ నేడూ ఢిల్లీ గద్దె గుండెల్లో అదే దడ.. అప్పటికీ ఇప్పటికీ ప్రజల్లో మాత్రం గులాబీ జెండాపై అదే అచంచల విశ్వాసం.. ఖమ్మం గుమ్మం నుంచే భారత నగారా మోగనున్నది. తెలంగాణ ఉద్యమం మొదలైనచోటు నుంచే దేశ గుణాత్మక మార్పునకు భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సమరశంఖం పూరించనున్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తరువాత తొలిసారిగా ఈ నెల 18న ఖమ్మం వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. జాతీయపార్టీ బీఆర్ఎస్ ఎజెండాను ఈ సభ ద్వారా ప్రజలకు వివరించడంతోపాటు.. దేశంలో జరుగుతున్న కుత్సిత రాజకీయ కుతంత్రాలపై అధినేత కేసీఆర్ రణన్నినాదం చేయనున్నారు. ఈ సభకు ముగ్గురు ముఖ్యమంత్రులు, ఒక మాజీ సీఎం సహా దేశం నలుమూలల నుంచి రైతుసంఘాల ప్రతినిధులు, వివిధ రంగాల నిపుణులు హాజరుకానున్నారు. కేరళ సీఎం పినరాయి విజయన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు జాతీయ నేతలు హాజరుకానున్నారు. తెలంగాణలో ఏ జిల్లాకు రాని అవకాశం తమకు వచ్చిందనే సంతోషంతోపాటు, ఈ బహిరంగసభను విజయవంతం చేయాలనే పట్టుదలతో ఖమ్మం ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు ఉన్నారు.

**సీఎం కేసీఆర్‌కు ఖమ్మం నేతల కృతజ్ఞతలు**

బీఆర్ఎస్ జాతీయ పార్టీగా అవతరించిన తరువాత తొలి బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించడంపై ఖమ్మం జిల్లా నాయకుల ఆనందం అంతా ఇంతా కాదు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గులాబీ పార్టీ కీలక నేతలు సోమవారం ప్రగతిభవన్‌లో అధినేత కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలు, ఖమ్మం నాయకులతో సమావేశమైన కేసీఆర్.. బహిరంగసభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, ఎమ్మెల్యేలు హరిప్రియ, రేగా కాంతారావు, కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములు నాయక్, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ దిశానిర్దేశం**

తెలంగాణలో జరగనున్న మొట్టమొదటి బీఆర్ఎస్ సభను విజయం చేసేందుకు అధినేత సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నేతలకు పలు సూచనలు చేశారు. దేశ నలుమూలల నుంచి రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరవనున్న ఈ సభకు ఏర్పాట్లు కూడా గొప్పగా ఉండేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. దేశవ్యాప్తంగా అందరి చూపు ఖమ్మం సభపై ఉంటుందని, ఈ నేపథ్యంలో ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.

బహిరంగ సభావేదికను విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సభకు వచ్చేవారికి అన్ని సౌకర్యాలు సమకూరేలా చూడాలని, స్వచ్ఛందంగా తరలివచ్చే ప్రజల కోసం మంచినీటి వసతి కల్పించాలని చెప్పారు. ఖమ్మం సరిహద్దు జిల్లాలైన నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల నుంచే కాకుండా సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచీ భారీఎత్తున ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఖమ్మం నేతలు సీఎం కేసీఆర్‌కు హామీ ఇచ్చారు.

**నాడు సింహగర్జన..నేడు భారతగర్జన**

2001లో టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కరీంనగర్‌లో నిర్వహించిన సింహగర్జన బహిరంగసభ స్వరాష్ట్ర ఆకాంక్షను ఏ స్థాయిలో ప్రతిబింబించిందో.. అదే రీతిలో ఈ నెల 18న ఖమ్మంలో భారీ బహిరంగసభ 'భారతగర్జన' తీవ్రతకు ప్రతిరూపంగా నిలవాలనే యోచనలో బీఆర్ఎస్ ఉన్నట్టుగా స్పష్టమవుతున్నది. తెలంగాణ సింహగర్జన సభకు అప్పటి జేఎంఎం నేత, జార?ండ్ మాజీ సీఎం శిబూసోరేన్ హాజరై, గులాబీ దళపతి కేసీఆర్‌కు ఎలా సంఘీభావం పలికారో.. అదేరీతిలో మెరుగైన

భారత నిర్మాణానికి బయలుదేరిన సీఎం కేసీఆర్‌కు తొలి బహిరంగ సభకు ముగ్గురు సీఎంలు, మాజీ సీఎంలు, పలువురు జాతీయ నేతలు అండగా నిలిచారనే స్పష్టమైన సంకేతాన్ని బీఆర్ఎస్ నిర్వహించే ఖమ్మం బహిరంగ సభ ఇవ్వనున్నది. మన దేశంలో రాజకీయాలు ఒక పార్టీ గెలుపు.. మరో పార్టీ ఓటమి అన్నట్టుగానే సాగుతున్నాయి. గెలువాల్సింది ప్రజలే కానీ.. పార్టీలు కాదు. ప్రజలు గెలిచే పంథాను రాజకీయ పార్టీలు అనుసరించాలి. అన్ని రాజకీయ పార్టీలకు రాజకీయాలంటే ఒక ఆట లాంటిది. బీఆర్ఎస్‌కు మాత్రం అదొక టాస్క్, యజ్ఞం. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే మా అభిమతం. అందుకే అసాధ్యాలను సుసాధ్యం చేయగలిగాం.

## ప్రయాణికుడి వికృత చేష్టల నేపథ్యంలో ఎయిరిండియాకు డీజీసీఏ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీ వచ్చిన ఎయిరిండియా విమానంలోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. మద్యం మత్తులో అతడు కూడా తోటి ప్రయాణికురాలిపై మూత్ర విసర్జన చేశాడు. ఈ ఘటనను డీజీసీఏ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) తీవ్రంగా పరిగణిస్తోంది. ఆ ప్రయాణికుడి దుశ్చర్యపై ఎయిరిండియాకు తాజాగా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని స్పష్టం చేసింది. తాము స్వయంగా అడిగేంత వరకు ఈ విషయంపై ఎయిరిండియా తమకు నివేదించకపోవడాన్ని డీజీసీఏ తప్పుబట్టింది. అంతేకాదు, విమానంలో అనుచిత ప్రవర్తనకు పాల్పడే ప్రయాణికుల పట్ల అనుసరించాల్సిన విధివిధానాలను కూడా ఎయిరిండియా పాటించలేదని గుర్తించింది. ఈ ఘటనపై ఆలస్యంగా స్పందించడమే కాకుండా, సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని డీజీసీఏ తన నోటీసుల్లో ఆక్షేపించింది. న్యూయార్క్-ఢిల్లీ విమాన ఘటనకు సంబంధించి డీజీసీఏ ఈ నెల 5న నోటీసులు జారీ చేసింది. నాలుగు రోజుల వ్యవధిలో తాజా నోటీసులు జారీ చేసింది.

## బీజేపీలో చేరనున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీ పొంగులేటి

- మొదటి పేజి తరువాయి

ఖమ్మం : తెలంగాణలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. బీఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన కేసీఆర్.. తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రావాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరేందుకు పలువురు బీఆర్ఎస్ నేతలు సిద్ధమవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ జాబితాలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంటి కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి. బీజేపీలోకి పొంగులేటి చేరిక దాదాపు ఖాయమైపోయిందని అంటున్నారు. బీజేపీ అధిష్ఠానం పొంగులేటితో నేరుగా చర్చలు జరుపుతోందని సమాచారం. ఈ నెల 18న కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పొంగులేటి భేటీ కానున్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత కీలక ప్రకటన వెలువడుతుందని చెపుతున్నారు. మరోవైపు బీజేపీలో చేరాలనే నిర్ణయం నేపథ్యంలో ఇప్పటికే తన సహచరులతో పొంగులేటి ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నారు. రేపటి నుంచి పలు నియోజవర్గాల్లో తన అనుచరులతో భేటీ కానున్నారు. మరోవైపు ఇటీవల పొంగులేటి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రానికి శీనన్న సిద్ధంగా ఉన్నాడని చెప్పారు. ప్రజల అభిమానం ఉన్నవాడే అసలైన నాయకుడని... తనకు పదవి లేకపోయినా ప్రజాభిమానం ఎంతో ఉందని అన్నారు.

# సీఎం ప్రెస్‌మీట్ పెడితే తప్పేంటి?

- మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 26న మొయినాబాద్ ఫాంహౌస్‌లో నిందితులు ప్రయత్నించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. సంబంధిత సీడీలను అక్టోబర్ 27, 29 తేదీల్లో ఏసీబీ కోర్టు మేజిస్ట్రేట్‌కు సమర్పించారు. ఈ వ్యవహారంపై బీజేపీ రిట్ పిటిషన్ దాఖలుచేయడంతో పోలీసులు నవంబర్ 3 ఉదయం 11 గంటలకు ఆ సీడీలను హైకోర్టుకు నివేదించారు.

ఇవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లే. అవి ఏసీబీ ద్వారానే సీఎంకు చేరి ఉంటాయన్నది కేవలం భావన మాత్రమే. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసిన 12 గంటల్లోపే బీజేపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసింది. ఒక పార్టీ అధినేతగా సీఎం హోదాలో ఉన్న వ్యక్తి సీడీలను మీడియాకు ఇవ్వడం సర్వసాధారణమే. ఇలా చేయడం రాజకీయాల్లో భాగమేనని సింగిల్ జడ్జి కూడా అంగీకరించారు. కానీ, దీన్నే ఒక కారణంగా చూపి నిందితుల హకుల రక్షణ పేరుతో సిట్‌ను రద్దు చేయడం, కేసును సీబీఐకి బదిలీ చేస్తూ తీర్పుఇవ్వడం అన్యాయం. సిట్ దర్యాప్తు ఏకపక్షంగా ఉన్నదని చెప్తే సరిపోదు. కారణాలను కూడా చూపాలి. కానీ, సింగిల్ జడ్జి ఏ కారణాన్నీ చూపలేదు. సిట్ దర్యాప్తు ఏకపక్షంగా ఉన్నదని జడ్జి ఏ దశలోనూ చెప్పలేదు. అసాధారణ కేసుల్లో దర్యాప్తు సంస్థను మార్పు చేయవచ్చని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ కేసుకు వర్తించదు. ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నించిన నిందితులను పోలీసులు వ్యూహాత్మకంగా వలపన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇలాంటి వ్యవహారాలపై దర్యాప్తు చేసే హకు రాష్ట్ర పోలీసులకే ఉంటుంది. అయినా ఈ కేసులో సిట్ దర్యాప్తును రద్దు చేసి సీబీఐకి బదలాయించడం పోలీసుల చట్టబద్ధమైన హకును లాకోవడమే అవుతుంది' అని వివరించారు.

**అసలు కేసే అవసరం లేదని చెప్పినట్టే..**

ఎమ్మెల్యేలకు ఎర కేసును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సీబీఐకి బదిలీ చేయడమంటే, మొత్తంగా అసలు కేసే అవసరం లేదని చెప్పినట్టేనని దుష్యంత్ దవే పేర్కొన్నారు. సీఎం నిర్వహించిన విలేకరుల సమావేశం ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసేలా ఉన్నదని చెప్పేందుకు సింగిల్ జడ్జి కారణాలను పేర్కొనలేదని తెలిపారు. సీఎంకు సీడీలు ఎలా వచ్చాయన్నదానిపై స్పష్టత రానందునే ఈ కేసు దర్యాప్తును సిట్ నుంచి సీబీఐకి బదిలీ చేసినట్టు సింగిల్ జడ్జి చెప్పడాన్ని నిబంధనలకు విరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్న దశలో జోక్యం చేసుకుని సీబీఐ దర్యాప్తు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు ఇవ్వడం చెల్లదన్నారు. అత్యంత అసాధారణ (రేర్ ఆఫ్ రేర్) పరిస్థితుల్లోనే దర్యాప్తు సంస్థను మార్చే అధికారం కోర్టుకు ఉంటుందని, ఎమ్మెల్యేలకు ఎర కేసులో అలాంటి అసాధారణ పరిస్థితులేవీ లేవని స్పష్టం చేశారు.

**అప్పీల్ ఇకడే దాఖలు చేయొచ్చు**

సిట్ దర్యాప్తును రద్దు చేయాలంటూ నిందితులు క్రిమినల్ పిటిషన్ వేయలేదని, వారు దా ఖలు చేసిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి రా జ్యాంగంలోని 226 అధికరణ కింద అసాధారణ అధికారాలతో తీర్పు వెలువరించారని దు ష్యంత్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ తీర్పుపై ఇదే హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం ఎదుట అప్పీల్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. క్రిమినల్ పిటిషన్‌పై సింగిల్ జడ్జి తీర్పు చెప్పినందున ఈ అంశంపై సుప్రీంకోర్టులోనే అప్పీల్ చేయాలని నిందితులు, బీజేపీ వాదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే హైకోర్టు కూడా ఆ తరహాను తీర్పు ఇచ్చిందని ఉదహరించారు. సిట్‌ను రద్దు చేసి ఈ కేసును సీబీఐకి లేదా హైకోర్టు నియమించే సిట్‌కు బదిలీ చేయాలని మాత్రమే నిందితులు పిటిషన్‌లో అభ్యర్థించారని, పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టేయాలని కోరలేదని గుర్తుచేశారు.

# 95 వేల కుటుంబాలకు 4,770 కోట్లు

- మొదటి పేజి తరువాయి

రూ. 5 లక్షల చొప్పున రూ. 4,770.80 కోట్ల సాయం అందిందని సోమవారం మంత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రైతు బీమా పథకం కింద 40 లక్షల మందికి రైతులకు బీమా చేయించామని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో చనిపోయిన రైతు, బీజేపీ కార్యకర్త ఇంటికి వెళ్లి రూ. 5 లక్షల చెక్కును అందించిన స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. ములుగు జిల్లా గోవిందరావుపేటకు చెందిన పార్టీ కార్యకర్త గజ్జి మల్లికార్జున్ ఆదివారం గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబానికి వ్యక్తిగతంగా అండగా ఉంటానని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## హిందూ ధర్మాన్ని కించపరిస్తే ఉరుకోవొద్దు

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. బీజేపీలో ప్రజల కోసం పని చేసే కార్యకర్తలు, నేతలున్నారని చెప్పారు. అయ్యప్ప స్వామిని కించపరిస్తే కేసీఆర్ స్పందించలేదని బండి సంజయ్ ఆరోపించారు. భాగ్యలక్ష్మి అమ్మవారు, సరస్వతి దేవిని కించపరిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు.ఎవరైన హిందూ ధర్మాన్ని కించపరిస్తే ఉరుకోమని హెచ్చరించారు. దీనికి పార్టీ పర్మిషన్ అవసరం లేదని చెప్పారు. ఈ నెల 19న పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని సంజయ్ పిలుపునిచ్చారు.

## తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

- మొదటి పేజి తరువాయి


సీఎం స్టాలిన్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ దసభ నుంచి వెళ్లిపోయారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ ఆర్ఎన్ రవి తమిళనాడు చరిత్రను వక్రీకరించి పుస్తకాలు రాశారని.. వాటిని సవరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తమిళనాడు ద్రవిడుల భూమి అన్న ప్రచారం జరిగిందని, తమిళనాడు పేరును తమిళగం అని మార్చాలని చెప్పారు. దీనిపై డీఎంకే సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీలో ఆందోళనకు దిగారు. దీంతో ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసిన గవర్నర్ సభ నుంచి వాకౌట్ చేశారు. ఇదే సమయంలో డీఎంకే మిత్రపక్ష ఎమ్మెల్యే లు కూడా సభ నుంచి వాకౌట్ చేసి అసెంబ్లీ ఎదుట ఆందోళనకు దిగారు.

## గ్రామ పంచాయితీల నిధులు ఎక్కడ - కెసిఆర్ ని ప్రశ్నించిన రేవంత్

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధి కోసం ఆస్తులు అమ్మి, అప్పులు చేసి సర్పంచ్‌లు పనులు చేశారన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించక.. కొందరు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. భిక్షాటన చేసి పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయని ఎద్దేవా చేశారు. గ్రామపంచాయతీల నిధులను పెద్ద గుత్తేదారులకు ఇచ్చారని, గ్రామాల్లో చెట్లు చనిపోతే సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తున్నారని రేవంత్ ధ్వజమెత్తారు.

## వృద్ధాశ్రమంలో లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు



**కోదాడ, ):** ముకుందాపురం గ్రామ పరిధిలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు తమలపాకుల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా అనాథ వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి వృద్ధులకు కేక్, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకుని వృద్ధులకు స్వీట్స్, పండ్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సోమపంగు నాగరాజు, యూత్ నాయకులు సుంకర అభిధర్ నాయుడు, విభాగం నాయకులు సత్యం, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గణపతి పై అక్రమాకేసు బనయించిన పోలీసులు.

- నాంపల్లి క్రిమినల్ కోర్ట్ ఆధ్వర్యంలో న్యాయవాదుల
- నిరసన...



(నాంపల్లి క్రిమినల్ కోర్ట్/జనవరి9/శుభ తెలంగాణ)
నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గణపతి పైన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమాకేసును బుక్ చేయినందుకు నిరసనగా సోమవారం నాంపల్లి క్రిమినల్ కోర్ట్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జస్పాల్ సింగ్,ఉపాక్షుడు రాంచరణ్,లిబ్రేరియన్ పద్మావతి,జాయింట్ సెక్రటరీ అవినాష్, మరియు సభ్యులు న్యాయవాదులు తిరుపతి వర్మ,జక్కుల లక్ష్మణ్,వెంకట్ యాదవ్,వినయ్ పాల్ సింగ్,ఖాదీర్ ,రఘు,అసద్,రమేష్,నరేష్,ఉమ,తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ,సైబరాబాద్,హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ లో కానరాని కార్డెన్ సర్చ్...

- గ్రేటర్ హైదరాబాదులో కనుమరుగవుతున్న కార్డెన్ సర్చ్.....
- కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని మర్చిపోయిన పోలీసు శాఖ.....

**(మేడ్చల్ జిల్లా/శుభ తెలంగాణ/జనవరి 9)**తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కమిషనరేట్ పరిధిలో గతంలో అనేకసార్లు కార్డెన్ సర్చ్ అనే కార్యక్రమం నిర్వహించి ఎంతోమంది నేరస్తులను గుర్తించి వారు దొంగిలించిన వస్తువులను, పోలీసు వారు స్వాధీనం చేసుకుని కోర్టులో సమర్పించేవారు. ఆయా ప్రాంతాల్లో ఎంతో మంది ప్రజలు నివసించే వారిని వారు ఏ ప్రాంతం వారిని స్పష్టమైన సమాచారాన్ని పోలీసు వారు సేకరించేవారు. అవసరమైన వారిని విచారించి ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు ఉంటే గుర్తించేవారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఉండేది. కానీ కొన్ని రోజులుగా పోలీసుల కళ్ళు కప్పి గంజాయి, డ్రగ్స్, వ్యభిచారం విచ్చలవిడిగా సాగుతున్న సరే కార్డెన్ సెర్చ్ అనే అంశాన్ని ముందుకు తీసుకు రాకపోవడం వలన పక్క జిల్లాల నుండి వచ్చి మరి ఇక్కడ పాగా వేసి తమ దందాలను నిర్వహిస్తున్నారు అంటే పరిస్థితి ఎటువైపు వెళుతుందో మీరే గమనించాలి. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను ఆపాలంటే కార్డెన్ సెర్చ్ అనే అంశం ఎంతో ఉపయోగపడుతుందని కొత్త కమిషనర్లు వచ్చినా నేటికీ కార్డెన్ సెర్చ్ పై పోలీసు కమిషనర్లు ఏలాంటి నిర్ణయం తీసుకోపోవడం శోచనీయం కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని మర్చిపోయిన పోలీసు శాఖ అనే విధంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఒక నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ అని కార్యక్రమాన్ని నిర్వహించి జరగబోయే నేరాలను కట్టడి చేయాలని కోరుకుంటున్న ప్రజలు.

## కాంగ్రెస్ కార్యకర్తకు నిత్యవసర వస్తువులను అందించిన తోటకూర శ్రీకాంత్....

**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 9)**కాప్రా డివిజన్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త సర్వర్ అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని నిత్యాసర వస్తువులను అందించే వారికి ధైర్యం చెప్పినా కాప్రా కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీకాంత్.

## నేటి నుంచి యూనివర్సిటీ కి సెలవులు




సంక్రాంతి పండుగ దృష్ట్యా జనవరి 10 నుంచి 20 వ తేది వరకు సెలవులు ప్రకటిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు ఉత్తర్వులు జారి చేసారు, అయితే కళాశాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు గమనించ వలసిన విషయం ఏమనగా విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని పరిక్షలు యధావిధిగా జరుగుతాయి అని అ ఉత్తర్వులు లో స్పష్టం చేసారు.

## చైనా మాంజా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
## సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్....



**కుత్బుల్లాపూర్ :**సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు గాలిపటాలు ఎగరవేయడం ఆనవాయితీ ఆనందంగా ఎగురవేస్తూ కేరింతలు వేస్తారు కానీ కొందరు దుర్మార్గులు దుకాణదారులు ప్రభుత్వం నిషేధించిన మాంజ, చైనా మాంజా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు దీనివల్ల పిల్లల ప్రాణాలకు రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగి ఆ దారంతో చేతులు , మెడలు కోసుకుపోవడం చూస్తూనే ఉన్నాం కావున ఇటువంటి చైనా మాంజ ఎవరైనా విక్రయించినచో పోలీసులకు గాని గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వాలి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు పోలీసులు కూడా వారిపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము సెలవుల్లో విద్యార్థులు గ్రామాలకు వెళ్ళినప్పుడు చెరువుల్లో కుంటల్లో కాలువల్లో సరదాగా ఈత కొట్టడానికి వెళతారు ఈత రానివారు మీరు తాగి చేతులు నీళ్లపై కొట్టకుండా ప్రాణాలు వదులుతారు చనిపోతారు కావున ఈతరాని వారు నీటిలో దిగకుండా చూడవలసిన బాధ్యత తల్లితండ్రులది మరియు పట్టణం వదిలి గ్రామాలకు వెళ్లినప్పుడు మీ ఇంటిలో విలువైన వస్తువులు బంగారం వెండి డబ్బులు బ్యాంకులో కానీ మీకు తెలిసిన వారి వద్ద ఉంచగలరని తెలుపుతూ దొంగలు తాళం వేసిన ఇండ్లను రెక్కీ చేస్తూ దొంగలిస్తారు ఈ అవగాహన సదస్సులు షాపూర్ నగర్ జెడ్పి పాఠశాలలో సూరారం నార్త్ సిటీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు శివపార్వతి, ఎం.డి అఖిల్ ,అరవింద్, నందు ,ప్రవీణ్, అనిల్ పాల్గొన్నారు.

# పాలకుర్తి సెంటర్లో సమోసాలు తింటూ, పాన్ వేసుకుని మంత్రులు, ఎంపీ సందడి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎక్కడ ఉంటే జనాలు, అభిమానులు అక్కడ వెంటనే పోగవుతారు



ఈనెల 12వ తేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సీఎం కేసీఆర్ గారు ప్రారంభం చేయనున్న సందర్భంగా

హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్లే మార్గంలో పాలకుర్తికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ , ఎంపీ మాలోతు కవిత వచ్చారు.

మంత్రులు రావడంతో పాలకుర్తి సెంటర్లో పెద్ద ఎత్తున స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రజలు భారీగా గుమికూడారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు వారిని చూసి కాన్వాయ్ ఆపడంతో వారిని పక్కనే ఉన్న హెటల్ లోకీ ఆహ్వానించారు స్థానికులు.

వెంటనే మంత్రులు, ఎంపీ హెటల్ కి వెళ్లి సమోసాలు తిని, చాయ్ తాగారు. పాన్ వేసుకున్నారు.

ఈనెల 18 నుంచి ప్రారంభం అయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని, మంత్రి స్థానిక నాయకులకు సూచించారు.

అనంతరం టీ సెంటర్ వద్ద స్థానికులతో కలిసి ఫోటోలకు ఫోజులిచ్చారు.

# బాల్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ గ్రామ సభ



బాల్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున సర్పంచ్ భూస సునీత ,ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ వహబ్,ఏ. పి.ఓ. ఇంద్ర ,పంచాయతీ కార్యదర్శి నరసయ్య,బి. ఆర్ పి మహమ్మద్,డి ఆర్ పి సుధాకర్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ గ్రామపంచాయతీ పాలక వర్గానికి, నాయకులకు ,గ్రామ పెద్దలకు, ముందస్తు సమాచారం లేకుండానే నిర్వహించినట్లు సమాచారం.

ఈ గ్రామ సభలో తేదీ 01 నవంబర్2019 నుండి 31 మార్చ్ 2022 వరకు ఉపాధి హామీలో జరిగిన పనులు గత నాలుగు రోజుల నుండి తనిఖీ చేసి సేకరించిన వివరాలను సోమవారం గ్రామ సభలో తనిఖీ బృందం తెలపడం జరిగింది. మూడు సంవత్సరాలలో కూలీలకు చెల్లించిన మొత్తం 97,69,129 రూపాయలు,



మెటీరియల్ ఖర్చు 12,34,785 రూపాయలు, మొత్తము రూపాయలు 1,10,03,914 చెల్లింపులు జరిగినయని తనిఖీ బృందం తెలపడం జరిగింది , పనికి వెళ్లకుండానే డబ్బులు చెల్లింపులు , నాలుగు రోజులు కూలీ పనికి వెళ్తే ఐదు రోజుల కూలి డబ్బులు ఇప్పించడం నాలుగు రోజులు కూలీ పనికి వెళితే మూడు రోజుల డబ్బులు చెల్లించడం , మాస్టర్ లో సంతకాలు లేకుండానే పేమెంట్ చేయడం , కమ్యూనిటీ ప్లాంటేషన్, ఏవెన్యూ ప్లాంటేషన్లో మొక్కలు చనిపోయినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ నాయకులు లింగ గౌడ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మజారుద్దీన్, వార్డ్ సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తనిఖీ బృందం సభ్యులు ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు




**ఇబ్రహీంపట్నం,** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆఫీసులో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు మేరకు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సూచన మేరకు ఈ నెల జనవరి 18 నుండి ప్రారంభం కానున్న రెండో విడత "కంటి వెలుగు" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మున్సిపాలిటీలోని ప్రతి వాడు లోని ప్రజలందరికీ కంటి పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయవలసిందిగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, విజయవంతం చేయవలసిందిగా మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, డిఎంహెచ్వో, సిడిపిఓ, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నవారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బాల్యమిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు సోమవారం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని పత్తేపురం గ్రామానికి చెందిన కొత్తగట్టు హరీష్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనతోపాటు చదువుకున్న 10వ తరగతి మిత్రులు తరాల సందీప్, బొజ్జ ఉమేష్,గణేష్,మురళి,సురేష్, యాకన్న,శోభన్ బాబు,వేణు,కార్తీక్, సతీష్,నరేష్,సంతోష్,రాకేష్, యాకూబ్ లు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి ఎల్లవేళలా తోడు ఉంటామని హామీ ఇచ్చారు.

# శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ కరాటే 2023ఛాంపియన్షిప్ విజేత

- నేటి సమాజంలో ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి
- శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ మాస్టర్ సంపత్

**ఇబ్రహీంపట్నం,** శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్కి (ఆదిబట్ల) ఇండియన్ షాటోకాన్ కరాటే డో తరుపున మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల లోని చంద్రా గార్డెన్స్లో నిర్వహిస్తున్న 11వ సౌత్ ఇండియన్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్షిప్ విఐపి ఛాలెంజర్ కప్ 2023 విజేతలుగా ఇండియన్ షాటోకాన్ కరాటే డో సంస్థకు అనుబంధంగా ఉన్న శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ విజేతగా నిలిచిందని శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్కి ఆదిబట్ల సీనియర్ మాస్టర్ గురువు వి నరేందర్, కె సంపత్ మాస్టర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజేతగా నిలవడం చాలా గర్వకారణం. కొత్త సంవత్సరం 2023లో మేము హాజరైన మొదటి అధికారిక కార్యక్రమం ఇది ఈ విజయం పెద్ద ఈవెంట్లలో పాల్గొనడానికి ప్రణాళిక వేసేందుకు ప్రపంచవ్యాప్తంగా మరింత విజయం సాధించడానికి మా విశ్వాసాన్ని, సంకల్ప శక్తిని బలపరిచిందని అన్నారు. మా విద్యార్థులు మా దృష్టితో సంపూర్ణ సమకాలీకరణలో



ఉన్నందుకు అంచనాలకు మించి ప్రదర్శనలను అందించగలగడం చాలా సంతోషంగా ఉందని విజయానికి సంబంధించిన మరిన్ని కొత్త మైలురాళ్లను సాధించేందుకు మేము మరింత కష్టపడతమని ఈ విజయాన్ని సంబంధిత నిర్వాహకులు, పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు నా వ్యామోహ గురువులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో మా పై మరింత బాధ్యత పెరిగింది అన్నారు. మేము ఇంకా కష్టపడి మరిన్ని విజయాలు సాధించడానికి నిరంతర కృషి చేస్తామని అన్నారు. అందరికీ ఆదర్శంగా నిలవడమే మా సంస్థ లక్ష్యమని వారు తెలిపారు.శ్రీ వాసన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్కి (ఆదిబట్ల) వారు కరాటే డాన్స్ ఒకటి నుంచి 10వ తరగతి వరకు పిల్లలకు ట్యూషన్ నిర్వహించడం జరుగుతుందని కావలసినవారు 8019741662 నంబర్ ను సంప్రదించాలని సంపత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ వి.నరేందర్,మాస్టర్ కె.సంపత్, కె.వినయ్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అర్జున అవార్డు గ్రహీత,ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ విజేత,తెలంగాణ ముద్దు బిడ్డ నిఖత్ జరీన్ కి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని నిఖత్ జరీన్ కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

